# జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన

తేది: 04.04.2017

హైద్రాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2012 మరియు 2013 సంవత్సరాలకు సంబందించిన ప్రతిష్ఠాత్మకమైన జాతీయ చలనచిత్ర, రాష్ట్రీయ చలనచిత్ర అవార్డులను ఎంపిక చేసింది. ఈ అవార్డులను ఎంపిక చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చలనచిత్ర ప్రముఖులతో ఎంపిక కమిటీని నియమించింది. ఈ కమిటీ నందమూరి తారక రామారావు, బి.ఎన్. రెడ్డి, నాగిరెడ్డి & చక్రపాణి జాతీయ చలనచిత్ర అవార్డులతో పాటు రఘుపతి వెంకయ్య రాష్ట్రీయ చలనచిత్ర అవార్డు గ్రహీతలను ఎంపిక చేసింది. ఈ కమిటీలో ప్రముఖ సినీ నటులు శ్రీ నందమూరి బాలకృష్ణ గారు, శ్రీ యం. మురళి మోహన్ గారు, శ్రీ రమేష్ ప్రసాద్ గారు, శ్రీ వరప్రసాద్ రెడ్డి గారు సభ్యులుగాను మరియు రాష్ట్ర చలనచిత్ర, టి.వి & నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. వెంకటేశ్వర్ సమన్వయ కర్తగాను వ్యవహరించారు. ఈ కమిటి సమావేశమై ఈక్రింది జాతీయ చలనచిత్ర అవార్డులను ప్రకటించింది.

1. 2012 ఎన్.టి.ఆర్. జాతీయ చలనచిత్ర అవార్డు : శ్రీ ఎస్. పి. బాలసుబ్రమణ్యం

   2013 ఎన్.టి.ఆర్. జాతీయ చలనచిత్ర అవార్డు : శ్రీమతి హేమ మాలిని

   ఈ అవార్డు క్రింద 5 లక్షల రూపాయల నగదు పారితోషికాన్ని ప్రత్యేక జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందజేస్తారు.

2. 2012 బి.ఎన్.రెడ్డి జాతీయ చలనచిత్ర అవార్డు : శ్రీ సింగీతం శ్రీనివాసరావు

   2013 బి.ఎన్.రెడ్డి జాతీయ చలనచిత్ర అవార్డు : శ్రీ కోదండ రామిరెడ్డి

   ఈ అవార్డు క్రింద 2 లక్షల రూపాయల నగదు పారితోషికాన్ని ప్రత్యేక జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందజేస్తారు.

3. 2012 నాగిరెడ్డి &చక్రపాణి జాతీయ చలనచిత్ర అవార్డు : శ్రీ దగ్గుబాటి సురేష్

   2013 నాగిరెడ్డి &చక్రపాణి జాతీయ చలనచిత్ర అవార్డు : శ్రీ దిల్ రాజు

   ఈ అవార్డు క్రింద 2 లక్షల రూపాయల నగదు పారితోషికాన్ని ప్రత్యేక జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందజేస్తారు.

4. 2012 రఘుపతి వెంకయ్య చలనచిత్ర అవార్డు : శ్రీ కోడి రామకృష్ణ

   2013 రఘుపతి వెంకయ్య చలనచిత్ర అవార్డు : శ్రీమతి వాణిశ్రీ

   ఈ అవార్డు క్రింద 2 లక్షల రూపాయల నగదు పారితోషికాన్ని ప్రత్యేక జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందజేస్తారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతీయ అవార్డులను 1996 వ సంవత్సరం నుండి ప్రధానం చేయడం జరుగుతోంది.

పై అవార్డులను త్వరలో జరుగబోయే నంది చలనచిత్ర బహుమతుల ప్రధానోత్సవ సభలో గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా అందచేస్తామని రాష్ట్ర చలనచిత్ర,టి.వి & నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.

సం/-

**మేనేజింగ్ డైరెక్టర్,**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టి.వి & నాటకరంగ అభివృద్ధి సంస్థ**

A.P. STATE FILM T.V. & THEATRE DEVT. CORPN. LTD. HYDERABAD-28.